TIMES OF VARTHA (18-07-24)fff_times of varha main (13-2).qxd 7/18/2024 6:06 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 18 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 361 | పేజీలు 07 | వెల : 6/-

## కర్నాటకలో స్థానికులకే ఉద్యోగాలలో ప్రాధాన్యత




- ముఖ్యమంత్రి సిద్దరామయ్య పోస్ట్

బెంగళూరు: ప్రైవేట్ రంగంలో స్థానికులకే ఉద్యోగాలు తప్పనిసరి చేస్తూ కర్నాటక ప్రభుత్వం కొత్త బిల్లు ఆమోదించింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎక్స్ లో దీనికి సంబంధించి ఓ పోస్ట్ పెట్టారు. దాని ప్రకారం ప్రైవేట్ పరిశ్రమల్లోని గ్రూప్ సి,డి గ్రేడ్ ఉద్యోగాలు నూటికి నూరు శాతం కన్నడిగులనే నియమించాలని మంత్రి వర్గం సోమవారం బిల్లును ఆమోదించిందని పేర్కొంది. ఇదే పద్ధతి దక్షిణాది రాష్ట్రాల అంతటా వస్తే బాగుంటుందేమో? అయితే సిద్దరామయ్య పోస్ట్ పై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో ఆయన తర్వాత దానిని తొలగించారు. ఆ తర్వాత మరో సవరణ ట్వీట్ చేశారు. కన్నడిగులకు కోటా గురించి పేర్కొన్నారు. కర్నాటక బిల్లు వల్ల కర్నాటకలో ఐటి సంస్థలతో సహా వివిధ పరిశ్రమలు, కర్మాగారాల్లో ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలు తగ్గిపోనున్నాయని తెలుస్తోంది. కర్నాటకలో జన్మించి 15 ఏళ్లుగా నివసిస్తున్న వారిని, కన్నడ భాష మాట్లాడటం, చదవడం, రాయడం తెలిసిన వారినే స్థానికులుగా గుర్తించనున్నారు. అంతేగాక రాష్ట్ర నోడల్ ఏజెన్సీ నిర్వహించే అర్హత పరీక్షల్లో నెగ్గిన వారిని స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తారు.

# నేటి నుంచి రుణమాఫీ

### సాయంత్రం కల్లా రైతుల ఖాతాల్లో డబ్బులు.. మూడు దశల్లో ఆగస్టు 15లోపు పూర్తి..

- గ్రామ, మండల, అసెంబ్లీ కేంద్రాల్లో నేడు సంబురాలు
- ప్రజాభవన్ వేదికగా ప్రారంభించనున్న సీఎం
- కాంగ్రెస్ ప్రజాప్రతినిధులతో రేవంత్ , భట్టి భేటీ
- వరంగల్ రైతు డిక్లరేషన్ వాగ్దానం సాకారం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పదేండ్లుగా రైతు మెడపై వేలాడుతున్న రుణ కత్తిని తొలగిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని చెప్పారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో వాగ్దానం చేసిన కాంగ్రెస్ దాన్ని సాకారం చేస్తోందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు 'రైతు రుణమాఫీ' ప్రక్రియను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. అప్పటి నుంచే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. ఇదే అంశంపై చర్చించేందుకు బుధవారం ప్రజాభవన్‌లో కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలతో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు సమావేశమయ్యారు. రుణమాఫీ మార్గదర్శకాలు, రాజకీయ పరిణామాలపై సీఎం వారికి దిశా నిర్దేశం చేశారు.

#### రుణవిముక్తే లక్ష్యం

రైతును రుణ విముక్తుడిని చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. రుణమాఫీపై జాతీయస్థాయిలో చర్చ జరగాలని వ్యాఖ్యానిం చారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. లక్ష రూపాయల తో ప్రారంభమై ఈ నెలాఖరులోగా లక్షన్నర రూపాయలు, రెండు లక్షలు ఇలా మూడు దశల్లో ఆగస్టు 15లోపు రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు సీఎం ప్రకటించారు.

#### ప్రదర్శనలు, బైక్ ర్యాలీలు నిర్వహించాలి

రైతు రుణమాఫీ నేపథ్యంలో గ్రామ, మండల, అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాల్లో పెద్ద ఎత్తున సంబురాలు చేపట్టాలని సీఎం పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలు లేనిచోట నియోజకవర్గ ఇన్‌చార్జీలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రామ, మండల కేంద్రాల్లో కూడలి నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు నిర్వహించాలని కోరారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ కేంద్రాల్లో పాల్గొనాలని ఆదేశించారు. ఎక్కడికక్కడ ఒక పండగ వాతావరణంలో సంబురాలు జరపాలన్నారు. ఏడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి రూ.30వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. రాహుల్ ఇచ్చిన గ్యారంటీని అమలు చేశామంటూ పార్లమెంట్‌లో ఎంపీలు ప్రస్తావించాలని సూచించారు.

#### ఆర్థిక నిపుణులు కూడా భయ పెట్టారు

కేసీఆర్ పదేండ్లపాటు అధికారంలో ఉండి రూ.28 వేల కోట్లు కూడా మాఫీ చేయలేక పోయారని రేవంత్ విమర్శించారు. ఆగస్టు 15లోగా రైతుకు రుణమాఫీ చేస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చామని, అయితే ఆర్థిక నిపుణులు రుణమాఫీ కష్టమని తేల్చి చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని వారు హెచ్చరించారన్నారు. కానీ గాంధీ కుటుంబం మాట ఇస్తే అది తమకు శిలాశాసనమన్నారు. రైతు రుణమాఫీ చేస్తామంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ఇచ్చారనీ, ఇబ్బందులెన్నున్నా దాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు.

#### దేశానికి తెలంగాణ మోడల్ 'రుణమాఫీ'

వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజనీ, గురువారం సాయంత్రం నాలుగు గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించారు. రుణమాఫీ పేరుతో కేసీఆర్ లాగా మాటలు చెప్పి రైతులను

మిగతా 7లో..

## ప్రభుత్వానిది చరిత్రాత్మక నిర్ణయం

మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులను రుణ విముక్తులను చేసే చరిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని ప్రశంసించారు. రుణ మాఫీకి ఆర్థిక పరిస్థితి సహకరించపోయినా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. ఆగస్టు 15కు నెల రోజుల ముందుగానే హామీని నిలబెట్టుకున్నామని పేర్కొన్నారు. గురువారం లక్ష వరకు రుణమాఫీ అమలవుతున్నదని, సాయంత్రం వరకు రైతు రుణ ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టంచేశారు. ఈ రోజు రాష్ట్ర



చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజు అని పేర్కొన్నారు.

## రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులా?

- పెట్టుబడి సాయానికి పాస్‌బుక్కు పనికిరాదా?
- రుణమాఫీ మార్గదర్శకాల్లో సవరణలేవి?
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రుణమాఫీకి పాస్‌బుక్కే ప్రామాణికమన్న ముఖ్యమంత్రి రైతు భరోసాకి పాస్‌బుక్కును ఎందుకు ప్రామాణికంగా తీసుకోవడంలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. రైతు భరోసా నిధులు ఇవ్వడానికి కుంటిసాకులు వెతుకుతున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి జోగు రామన్నతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అన్నదాతల మీద ఆంక్షలు, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం చెప్పినట్టుగా రేషన్‌కార్డు ప్రామాణికం కాదని మార్గదర్శకాల్లో ఎందుకు సవరణ చేయలేదని ప్రశ్నించారు. పాస్‌బుక్కు ఆధారంగా రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు, షరతులు లేకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.29వేల కోట్ల రుణమాఫీ చేసిందని ఆయన గుర్తుచేశారు. రైతుల సంఖ్యను కుదించేందుకే రుణమాఫీ మార్గదర్శకాలు లోపభూయిష్టంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు.

మిగతా 7లో..

## త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు తథ్యం

- ఫిరాయింపు ఎమ్మెల్యేలు మాజీలయ్యేదాకా నిద్రపోము
- బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- ఎమ్మెల్యేలు పోతే బీఆర్ఎస్ మూతపడదు
- వైఎస్ హయాంలో 12మందిని చేర్చుకున్నరు అయినా రాష్ట్రం సాధించి పదేండ్లు పాలించాం
- రుణమాఫీపై సర్కారు కొత్త జీవో ఇవ్వాలి
- పటాన్‌చెరులో మీడియాతో హరీశ్‌రావు
- కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాజీలు అయ్యే వరకు నిద్రపోమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు రావడం తథ్యమని, బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బుధవారం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో హరీశ్‌రావు సమావేశమయ్యారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీ మారినా ఎవ్వరూ అధైర్యపడవద్దని, కార్యకర్తలకు పార్టీ, తాను



అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని, మళ్లీ ఈ రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని చెప్పారు. ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ మూడునెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని గుర్తుచేశారు. ఇదే విషయమై హైకోర్టులో కేసు వేశామని, త్వరలో సుప్రీంకోర్టుకు సైతం వెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలన్న రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటికి వెళ్లి కండువాలు కప్పడం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ఇదేవిధంగా 12 మంది ఎమ్మెల్యేలను చేర్చుకొని బీఆర్ఎస్‌ను ఇబ్బందిపెట్టే కుట్రలు చేశారని చెప్పారు. ఎమ్మెల్యేలు పోయినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీ పని అయిపోలేదని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రావడంతోపాటు పదేండ్లు అద్భుతమైన పాలన అందించామని అన్నారు. ఇప్పుడు కూడా ఎవ్వరి కుట్రలు పనిచేయవని, ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని హరీశ్‌రావు తెలిపారు.

#### మహిపాల్‌రెడ్డికి ఎలా మనసొప్పిందో

తల్లిలా ఆదరించి మూడుసార్లు ఎమ్మెల్యేను చేసిన బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మనసెలా ఒప్పిందో అర్థం కావడం లేదని హరీశ్‌రావు అన్నారు. మహిపాల్‌రెడ్డికి పార్టీ ఏమి తక్కువ చేసిందని ప్రశ్నించారు. పటాన్‌చెరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడితేనే ఆయన మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో పటాన్‌చెరు నియోజకవర్గానికి నిధుల వరద పారించి అభివృద్ధి చేశామని అన్నారు. మహిపాల్‌రెడ్డి పార్టీ నుంచి పోయినా బీఆర్ఎస్ క్యాడర్ గుండె ధైర్యాన్ని కోల్పోవద్దని హరీశ్‌రావు కోరారు. పటాన్‌చెరు నాయకులు, కార్యకర్తలకు పార్టీ, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంపై మళ్లీ గులాబీజెండా ఎగరడం ఖాయమని అన్నారు.

మిగతా 7లో..

## 2025 డిసెంబర్ నాటికి పాలమూరు ప్రాజెక్టుల పూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్ నగర్ పర్యటనలో భా గంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రా జెక్టల పురోగతి తో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టుల పై బుధవా రం జలసౌద లో నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యద ర్శి రాహుల్ బొజ్జ,అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పా టిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్,

మిగతా 7లో..

TIMES OF VARTHA (18-07-24)fff_times of varha main (13-2).qxd 7/18/2024 6:06 AM Page 2



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
18-07-2024



## ఘనంగా ఆషాడ ఏకాదశి పర్వదిన వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్దలతో నిర్వహించారు. బుధవారం ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని తెల్లవారుజామునుండి భక్తులు పెద్ద ఎత్తున గ్రామంలోని పాండురంగ విఠలేశ్వర ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ రాత్రికి భజన కార్యక్రమాలు, కీర్తనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం గురువారం మంగళహారతులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాండురంగ ఆశాడ శుద్ద తొలి ఏకాదశి పురస్కరించుకొని వర్కర్ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ పక్కన మహారాష్ట్రలోని పండరీపూర్ లో గల పాండురంగ విఠలేశ్వర మందిరానికి భక్తులు పాదయాత్రగా తరలివెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వీడీసీ ఛైర్మెన్ గంగాధర్, మొగులయ్య, లక్ష్మణ్, పీరాజీ, నాగ్ గొండ, భూం గొండ, శంకర్ రెడ్డి, అశోక్, భక్తులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి లో అయాన జువెలర్స్ షాపును ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి రైల్వే స్టేషన్ రోడ్డు, పోలీస్ స్టేషన్ ఎదురుగా బుధవారం అయాన జువెలర్స్ షాపు రెండవ బ్రాంచిని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్పీకర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ షాపుకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన బంగారాన్ని, సిల్వర్ ను వినియోగించాలని తెలిపారు. మరెన్నో అయాన గోల్డ్ షాప్ బ్రాంచ్ లను ప్రారంభించాలని స్పీకర్, ఎమ్మెల్యే కోరుకున్నారు. షాపు యజమాని ఎర్రం కొండారెడ్డి.. స్పీకర్, ఎమ్మెల్యేను బొకేలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. షాపు యజమాని ఎర్రం కొండారెడ్డి కి స్పీకర్, ఎమ్మెల్యే ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. బిల్డింగ్ యజమాని మాశెట్టి శ్వేత రాఘవేందర్ లను స్పీకర్, ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్, సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, జబర్దస్త్ షో ఆర్టిస్ట్ కుమారి వర్ష, మండల, మున్సిపల్ కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ




టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది మన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించడం జరిగింది. వి నందిని భర్త జోజిబాబు 36000/-ఈ శంకరమ్మ భర్త శంకరయ్య 15000/- రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రములో గజం సత్యనారాయణ పిట్ట కృష్ణ గంజి కృష్ణయ్య దేప ప్రవీణ్ రెడ్డి పెంబల్ల కృష్ణ జెల్లమార్కండేయ దేప ప్రతాపరెడ్డి గంజి వెంకటేశం కానుగుల యాదయ్య జోక్ స్వామి డాక్టర్ గంజి వెంకటేశ్వర్లు గోలి సాంబయ్య కోడి యాదగిరి బాతరాజు లక్ష్మణ్ కుక్కల గోపాల్, కర్నాటి ఉమామహేష్ మొదలగువారు పాల్గొన్నారు

## ఆలయాల్లో సౌకర్యాల కల్పన కోసం..

### బోనాల ఉత్సవాల చెక్కులు పంపిణి చేసిన బండి రమేష్...




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆశడమాసం బోనాల పండుగ ,సందర్భంగా ఆలయాల్లో సౌకర్యాల కల్పన కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది కావున బుధవారం రోజున కూకట్పల్లి నియోజక వర్గంలోని వివిధ ఆలయాలకు చెక్కుల పంపిణి కార్యక్రమం కూకట్పల్లి సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎంఎల్ ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, సీతారామచంద్ర స్వామి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలను స్వీకరించి, ఆలయాల ప్రతినిధులకు చెక్కులను అందచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అమ్మవారి దేవాలయాల్లో సౌకర్యాలు ఏర్పాటు కోసం రూపాయలు 37 లక్షల 40 వేలను చెక్కులను చెక్కుల రూపంలో అందజేశారు ఈ కార్యక్రమంలో , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరి సతీష్ రెడ్డి ,నాగిరెడ్డి , పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# 15 రోజులపాటు నిర్వహించే ఈ డ్రైవ్‌లో సభ్యత్వ నమోదు చేసుకోవాలి

### టియుడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు భూపతి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 ఆధ్వర్యంలో 15 రోజులపాటు నిర్వహించే సభ్యత్వ నమోదు డ్రైవ్ లో జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్.భూపతి పిలుపు నిచ్చారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే హెచ్-143 ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవోస్ భవన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.టియుడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్.భూపతి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా భూపతి మాట్లాడుతు. నిజామాబాద్ జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం 15 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నిజామాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే,టెంజు (ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ),నిజామాబాద్ నగర నూతన కమిటీలను రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నియమించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. జర్నలిస్టు లందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,జర్నలిస్ట్ వెల్ఫేర్ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకుకాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఇందులో భాగంగా ఇతర యూనియన్లకు సంబందించిన సభ్యులు టియుడబ్ల్యూజేలో చేరారు. ఈ కార్యక్రమంలో అడ్ హాక్ కమిటీ సభ్యులు రజినీ కాంత్ కులకర్ణి, ఎల్. బాల కుమార్, ఆనంద్ పాల్, రాజేష్, ఆంజ నేయులు, బొంపల్లి రాజు, కట్ట సతీష్, సందీప్, అజ్మత్, సదానంద్, బాను, జైపాల్, మధు, కృష్ణ, శ్రీధర్, సీతారి కృష్ణ, శ్రీనివాస్, విజయ్, గణేష్, శివ ఠాకూర్, సందీప్ గౌడ్, సాయి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ చైర్మన్ బాలరాజ్ పై వ్యతిరేక కాంగ్రెస్ నాయకులు చేసిన నిరాధార ఆరోపణలను ఖండించిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల పత్రిక సమావేశం బుధవారం బాన్సువాడ పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కొందరు నిన్న విలేకరుల సమావేశం పెట్టి కార్యకర్తలు ,ప్రజలకుఅమోమయానికి గురిచేస్తున్నారు. బాన్సువాడ నియోజక వర్గ ప్రజలు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉ ండి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేసినారు. కానీ కొందరు హైదరాబాద్ బ్యాచ్ మాట్లాడుతూ కాసుల బాల్ రాజ్ అన్న పై నిరాధార ఆరోపణలు చేసినారు. గడిచిన పదిహేను సంవతరాలుగా కష్టకాలంలో పార్టీ కోసం కాసుల బాలరాజ్ విశేష కృషి చేసినారు. అధిష్టానం రెండు సార్లు పార్టీ టికెట్ కూడా ఇవ్వడం జరిగింది. కాని బాల్రాజ్ అన్న ఎదుగుదలను జర్నిచుకోలేని వారు రవీందర్ రెడ్డి ని అధిష్టానం టికెట్ ఇచ్చినప్పుడు ఎయిర్పోర్ట్ కు వెళ్లి వత్తసు పలికినారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అపార రాజకీయ అనుభవజ్ఞులు స్వయంగా మన అధినాయకుడు సీఎం రేవంత్ రెడ్డి వారి అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ కి వినియోగించుకోవాలని ఆయన నివాసానికి వెళ్లి పార్టీ లోకి అహ్వానించ్చారు .బాల్ రాజ్ అన్న కార్యకర్తల మనోభావాల అనుగుణంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లితే దాన్ని రాజకీయం చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసం . కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీ .అధిష్టాన నిర్ణయానికి కట్టు బడి పని చేస్తే, దొంగల బ్యాచ్ అని సంబోధిస్తే కార్యకర్తలు ఎవరు సహించేది లేదు అని సమావేశం ద్వార తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమములో జిల్లా మైనారిటీ అధ్యక్షులు. ఖలేక్ , పిసిసి డెలిగేట్ కునిపూర్ రాజిరెడ్డి , డీసీసీ డెలిగేట్ పవన్ , మనోహర్ , కోటగిరి , పొతంగల్ , వర్ని , రుద్రూర్ ,మోస్రా , షహీద్ , శంకర్ , సురేష్ , అరుణ్ , లక్ష్మణ్ , మండల అధ్యక్షులు అధికార్ ప్రతినిధి గూడాల నగేష్ ,మాజీ సర్పంచ్ నేమని వీర్రాజు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సూరి , దామిని నాగేశ్వరావు, తదితరు లు పాల్గొన్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బందికి రాచకొండ సిపి అభినందన,రివార్డ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వ్యక్తి ప్రాణాలు కాపాడిన వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బంది ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అభినందించి రివార్డు అందజేశారు.వివరాల్లోకి వెళితే ఈ నెల 15 న మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లేల గుడా ఆర్.సి.ఐ రోడ్డులో కడ్తాల్ వెళ్తున్న వెంకటేష్ అనే వ్యక్తి తన మహేంద్ర (కే.యు.వి.)కారు ఏసీ నుండి అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బంది నర్సింగ్ రావు,కృష్ణ,సాయిరామ్ లు గమనించి కారు నడుపుతున్న వ్యక్తి ని అప్రమత్తం చేసి కారు ఆపి అతని ప్రాణాలు కాపాడారు.కొద్ది క్షణంలోనే మంటలు ఎక్కువగా రావడంతో అటుగా వాహనాలు వెళ్లకుండా నిలిపివేసి పెద్ద ప్రమాదం భారీ నుండి కాపాడారు.వెంటనే ఫైర్ సిబ్బంది కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి ఆలస్యం చేయకుండా అటుగా వెళుతున్న ఒక వాటర్ ట్యాంకర్ తో మంటలు అదుపులోకి తీసుకుని కృషి చేశారు. తక్షణమే స్పందించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వ్యవహరించిన వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బంది సమయస్ఫూర్తి ని అభినందించిన రాచకొండ సిపి సుధీర్ బాబు వారికి రివార్డును అందజేశారు. భవిష్యత్తులో కూడా విధి నిర్వహణలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి వి. శ్రీనివాస్,వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) బుధవారం ఏఐజి ఆసుపత్రికి వెళ్లి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని పరామర్శించి త్వరగా కోలుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గంలో అతి త్వరలో అడుగు పెట్టాలని ఆకాంక్షిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి సూచించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి కమల సుధీర్ రెడ్డి ఉన్నారు.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో నేహా, షిజేరాకు గోల్డ్ మెడల్



### జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ కు ఎంపిక

### జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్లో నిజామాబాద్ జిల్లా చెందిన ఇద్దరు రెజ్లర్లు తమతమ వెయిట్ కేటగిరీలలో గోల్డ్ మెడల్స్ సాధించారు. ఇటీవల హైదరాబాద్ లోని యూసుఫ్ గూడా లో తెలంగాణ ఆమెచూర్ రెల్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 23 మెన్ అండ్ ఉ మెన్ స్టేట్ లెవెల్ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని మంచిప్ప గ్రామానికి చెందిన ఎస్. కె. నేహా 76 కేజీల కేటగిరీలో తలపడి అద్భుత ప్రతిభను ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించగా 55 కేజీల కేటగిరిలో భీంగల్ కు చెందిన షిజరా మెహవీన్ సైతం గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మ్యాట్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం చేతుల మీదుగా మెడల్స్ సాధించిన విజేతలను శాలువాతో సత్కరించి సర్టిఫికెట్, మెడల్స్ బహుకరించారు.రాష్ట్రస్థాయిలో సాధించిన ప్రతిభా నైపుణ్యతలను స్ఫూర్తిగా తీసుకొని జాతీయస్థాయిలోను మెడల్స్ తో తిరిగిరావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, పి. నర్సింగ్ రావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఐ. దేవేందర్, మాజీ కార్యదర్శి సురేష్, గడప మోహన్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-07-24)fff_times of varha main (13-2).qxd 7/18/2024 6:06 AM Page 3



# ధర్మం కొరకు పాటు పడాలనేదే మొహర్రం పండుగ





### - త్యాగానికి ప్రతికే మొహరం పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ప్రపంచవ్యాప్తంగా ఉండే ముస్లింలందరూ రంజాన్, బక్రీద్ తర్వాత జరుపుకునే ముఖ్యమైన పండుగల్లో మొహర్రం(పీర్ల పండుగ). ఈ పవిత్రమైన పండుగను తెలుగు రాష్ట్రాల్లో పది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో ఇస్లాం మతంలోని ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలను వివరిస్తారు. మొహర్రం మాసంలో పదో రోజున పీర్ల దేవుళ్లను ఊరేగిస్తారు. అంతకుముందు రాత్రి అగ్ని గుండంలో దూకడం, అగ్గిలో నడవటం వంటివి చేస్తారు. హజరత్ ఇమాం హుసేన్ ను స్మరించుకుంటూ పంజా (పీర్ల దేవుళ్ల ప్రతిమ)లను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. కొన్ని ప్రాంతాల్లో కొందరు ముస్లింలు తమ రక్తంతో శోక తప్త హృదయాలతో తమ వీరులను స్మరించుకుంటారు. మహ్మద్ ప్రవక్త అధర్మాన్ని, అన్యాయాన్ని వ్యతిరేకించి ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు కాకటి రజాక్, కాకటి ఇమామ్,కాకటి కాశీం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని పీరీలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా మొహరం వేడుకలు

## పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

టైమ్స్ ఆఫ్ వార్త, - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరయ్యారు. అనంతరం కైసర్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా నిలిచిన మొహరం ధర్మ పరిరక్షణ, మానవ సేవ,త్యాగం వంటి మహత్తర సందేశాన్ని ఈ మొహరం పండుగ గుర్తు చేస్తుంది అని త్యాగ నిరతికి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని కైసర్ పేర్కొన్నారు. తరతరాలుగా తెలంగాణ గ్రామాల్లో హిందూ ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారని గుర్తు చేసుకున్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజల మధ్య సఖ్యతకు,ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు, గొందిగళ్ళ రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విట్టల రుకుంబై మందిరానికి

## పాదయాత్రగా బయలుదేరిన భక్తులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని బైరాపూర్ గ్రామంలో కొలువైన విట్టల రుక్కుంబై మందిరానికి తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం నసురుల్లాబాద్ మండలం హనుమాన్ మందిరం నుంచి భక్తులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ప్రతి తొలి ఏకాదశికి హరి కీర్తనలను స్మరిస్తూ సాయంత్రానికి మందిరానికి చేరుకొని స్వామిని దర్శనం చేసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి రాష్ట్ర సీనియర్ ప్రచార కార్యదర్శి సాయ గౌడ్ గురు స్వామి తోపాటు వార్కారి సాంప్రదాయ భక్తులు, హిందూ బంధువులు, భజన భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# దేశాయి పేట్ గ్రామంలో హరినామ సంకీర్తన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వార్కారి సాంప్రదాయ భక్తులు హరినామ సంకీర్తన మహోత్సవాన్ని నిర్వహించారు.హరినామ సంకీర్తనలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మొహ రి ల్ శ్రవణ్ కుమార్ దంపతులు వార్కారి సాంప్రదాయ పద్ధతిలో తలపై టోపీ ధరించి,చేతిలో వీణ పట్టుకొని హరినామ సంకీర్తనలు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అనంతరం శ్రీ రుక్మిణి విఠలేశ్వర ఆలయానికి చేరుకొని దుప, దీప, నైవేద్యాలు, సమర్పించి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంజయ్య మహారాజ్,మాజీ వార్డ్ సభ్యులు రత్నాకర్, వార్కారి సాంప్రదాయ భక్తులు గుడిసె రాములు,ప్రభాకర్,పాపయ్య మహారాజ్,కిషోర్,తో పాటు మహిళా భక్తులు,పాల్గొన్నారు.

## ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజును కలిసి


## అభినందించిన టిఎన్జీవోఎస్ ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



బాన్సువాడ యూనిట్ టి ఎన్ జి ఓ ఎస్ తరఫున ఇటీవల నియామకమైన కాసుల బాలరాజ్ ఆగ్రోస్ చైర్మన్ ని బుధవారం మర్యాదపూర్వక కలవడం జరిగింది . ఈ సందర్భంగా పూలమాల, జ్ఞాపికా, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ బాన్సువాడ యూనిట్ అధ్యక్షులు వెంకట్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, కోశాధికారి తుల శ్రీనివాస్, శ్యామ్ ఉపాధ్యక్షులు, అజీమ్ ఉపాధ్యక్షులు, కల్చరల్ సెక్రటరీ వెంకటేష్, సంజీవ్, కాశిరం, రవి, తోపాటు మహిళా ఉపాధ్యక్షురాలు విజయభారతి, తదితరులు, పాల్గొన్నారు.నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో...నూతనంగా ఎన్నికైన అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ని బుధవారం మర్యాదపూర్వకంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం బాన్సువాడ కార్యకర్తలు అందరూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తన నిరంతరగా కాంగ్రెస్కు సేవలు అందించినందుకు గను తనకు తగిన పురస్కారం లభించినందుకు చాలా సంతోషకరమైన విషయం ఇలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి బాన్సువాడకు మరిన్ని సేవలు అందించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం కోరుకుంటున్నాము అని శుభాకాంక్షలుతెలియ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ యూత్ ప్రెసిడెంట్ కొంపల్లి ఉదయ్ కిరణ్ తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పీఎస్ఆర్ కెబిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ సభాపతి, మాజీమంత్రి, ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి (పి .ఎస్ .ఆర్). తో పాటు ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ (కె. బి. ఆర్) లు కలిసి బాధితులకు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల బాధితులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మొహర్రం పండుగ..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ధర్మంకోసం పోరాడేటపుడు ప్రాణం గురించి ఆలోచించకూడదు.ఎలాంటి త్యాగానికైనా సిద్ధపడాలి.. ఎట్టి పరిస్థితిలోనూ నమ్మిన ధర్మాన్ని వీడొద్దు" అంటూ మొహర్రం మాసం హితబోధ చేస్తుందని పలువు ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు.ఈమేరకు మోహర్రం(పీర్ల) పండగను ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మండలంలోని కుర్నపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ముస్లిం,హిందూ సోదరులు మతాలకతీతంగా పీర్ల పండుగలో పాల్గొని మత సామరస్యాన్నిచాటారు.ఈ సందర్భంగా గ్రామాల్లో పలు వీధుల్లో పీర్లను ఊరేగించారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ..ముస్లింలు విశ్వసించే హిజ్రీ క్యాలెండర్లో నూతన సంవత్సర ఆరంభమాసమే మొహర్రమని,ఇస్లాం మత ప్రధాన ప్రవక్త మహ్మద్ సల్లల్లాహు అల్కెవ సల్లం మనవడ్కెన ఇమామె హుసేన్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు ఈ నెలలోనే వీరమరణం పొందారని తెలిపారు. అందుకని వారి వీరత్వాన్ని స్మరిస్తూ వారి పేర్లలో పీర్లను ప్రతిష్టిస్తారన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు,సంప్రదాయ బద్ధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇస్లాం మతస్థులు సంతాప సూచకంగా ఈనెలను శోక మాసంగా భావిస్తారని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ముత్త వల్లిస్... మహమ్మద్ యూనిస్, మహమ్మద్ రఫీక్, షేక్ అహ్మద్, షేక్ లతీఫ్, షేక్ జమీల్ అహ్మద్, మహమ్మద్ రఫీక్, కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎడపల్లి మహమ్మద్ ఏజాస్, గ్రామ పెద్దలు షేక్ హైమద్, ఎజాస్, మహమ్మద్ బాబు ఖురేషి, షేక్ చంద్, ఖాజామియా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి,

## రాజగోపాల్ రెడ్డికి రైతుల తరపున ధన్యవాదాలు

### - రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలు అర్ధరహితం.

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



రైతు రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి. రుణ మాఫీకి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఒక యూనిట్గా పరిగణిస్తుంది. అర్హులైన రైతు కుటుంబాలందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుంది.ఈ విషయంలో అనుమానాలు, అపోహలకు తావు లేదు.గతంతో పోలిస్తే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అదనపు నిబంధనలేమీ విధించలేదు. కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డులు అని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశమందరి దృష్టిని ఆకర్షించేలా భారీ మొత్తం ఈ పథకానికి రూ.31 వేల కోట్ల నిధులు కేటాయించింది.దీంతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలు రుణ విముక్తి పొందుతున్నాయని తెలియజేశారు. ప్రతిపక్షాలు ఓర్వలేని కార్యక్రమాలు చేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్లో ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు

## కేటాయించిన పంచాయతీ కార్యదర్శులుపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని తారామతి పేట్, బాటసింగారం గ్రామపంచాయతీ పరిధిలో భూదాన భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోయినా ఖాళీగా ఉన్న స్థలాలకు సదరు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంటి నిర్మాణం చేపట్టుకోవడానికి అనుమతులు ఇస్తూ ఇంటి నెంబర్లు కేటాయించడంపై వచ్చిన ఫిర్యాదుకు స్పందించిన అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు సదరు పంచాయతీ కార్యదర్శులపై కేసు నమోదు చేయడం జరిగింది. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తారామతి పేట్ గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని 39 ఎకరాల భూదాన్ భూమి ఉంది, ఈ భూమిలో ఎలాంటి ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతి లేకున్నా సదరు గ్రామపంచాయతీ కార్యదర్శి 21 ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరిగింది. దీంతోపాటుగా అదే గ్రామంలో కమర్షియల్ భూమిలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయగా దానికి కూడా అనుమతులు ఇచ్చారు. దీంతోపాటుగా బాటసింగారంసింగరేణి కాలనీలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలాంటి నిర్మాణాలు లేని ఖాళీ స్థలాలకు, ఓపెన్ ప్లాట్ లకు నిర్మాణాలు జరుగుతున్నట్లుగా అధికారులను మభ్యపెట్టి ఇంటి నెంబర్లు కేటాయించి పన్నులు కట్టించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపీఓ దీనిపై సమగ్ర విచారణ చేపట్టి డిపిఓ కు నివేదిక అందించారు. అనంతరం ఎంపీఓ తారామతి పెట్, బాటసింగారం గ్రామపంచాయతీ కార్యదర్శులపై బుధవారం అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.





## శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక




### సభ్యులకు నియామకపత్రం అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన శ్రీ కూన సత్యం గౌడ్ (ఛైర్మన్),శ్రీ.గుంజరి సత్యనారాయణ ముదిరాజ్ ,ఎం.కృష్ణా రెడ్డి కె.గోపాల కృష్ణ, మాలెంపాటి సురేష్, ఎన్.శ్రీనివాస రెడ్డి సదా మహేష్ ,జి.లహరి, బొడ్డ వెంకట మహాలక్ష్మి, సభ్యులుగా నూతన కమిటీ నియామకపత్రం అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు కావూరి ప్రసాద్,కొడాలి రవి,రాజీ రెడ్డి, వెంకటేష్, దగ్గిపాటి, వాసు, రామకోటేశ్వర రావు, శ్రీనివాస్ రావు,రాజేందర్ ప్రసాద్, వెంకట్ రావు,కొఠారి వెంకట్,ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి తప్పిన పెను ప్రమాదం..





### ఇల్లు ధ్వంసమై.. చెల్లాచెదురుగా పడిన సిమెంటు రేకులు

### పెద్ద మల్లారెడ్డిలో ఘటన

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బుధ వారం గ్యాస్ ముట్టించి.. స్టవ్ పై చాయ్ పెట్టుకుంటుండగా ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసం అయిన ఘటన పెద్ద మల్లారెడ్డి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన తుప్పత్తుల సత్యవ్వ తన ఇంట్లో చాయి పెట్టుకునేందుకు స్టవ్ వెలిగించింది. ఇంతలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు రావడానికి గమనించిన సత్తవ్వ భయపడి పోయి బయటకు పరుగులు పెట్టింది. పరిగెత్తుతున్న సమ యంలో నెత్తి వెంట్రుకలు అంటుకోవడంతో అరుపులు కేకలు పెడుతూ పరుగులు తీయడంతో ప్రాణాపాయం తప్పింది. ఈలోపు భారీ శబ్దంతో గ్యాస్ సిలిండర్ పేలడంతో వృద్ధురాలు నివాసం ఉంటున్న ఇల్లు ధ్వంసమై పైన ఉన్న సిమెంట్ రేకులు చెల్లాచెదురుగా ఎగిరి చుట్టుపక్కల ఇండ్లపై పడ్డాయి. నెలనెలా వచ్చిన పెన్షన్ డబ్బులను కుండలో దాసి పెట్టుకోగా సుమారుగా 70.000 రూపాయలు 500 నోట్లు కాలిపోయాయి. భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు ఒక్కసారి గా ఇండ్లలో నుంచి బయటకు వచ్చారు. సిలిండర్ ఎలా పేలిందని ఘటన స్థలానికి చేరుకొని వృద్ధురాలు సత్యవ్వను యువర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయట పడినప్పటికీ,ఇల్లు ధ్వంసమై నిరాశ్రయురాలు కావడంతో నేర్చుకుంటూ కూర్చుంది. బాధితురాలికి ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ, గత కొన్నాళ్లుగా ఒంటరిగానే నివాసం ఉంటుంది.


## ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్‌ను కలసిన బోర్లం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజ్ అన్న ని బుధవారం మర్యాద పూర్వకంగా కలసి హార్థిక శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మలి దశ ఉద్యమ కారులు మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మన్నె చిన్న సాయిలు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయం లో బాలరాజ్ అన్న గత 15. సంవత్సరాల నుండి పార్టీ బలోపేతం కోసం పని చేసినందుకు పార్టీ అధిష్టానం గుర్తించి న్యాయం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమం లో బోర్లం దళిత సంగం నాయకులు బేగరి డాక్టర్ సాయిలు, జోగోళ్ళ మోహన్, కల్సిన వారిలో ఉన్నారు.

## నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేసిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

హైదరాబాద్ లో హస్తకళా భవన్ నందు తెలంగాణ రాష్ట్ర చేనేత హస్తకళల కార్పొరేషన్ ఛైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యంని గౌరవ పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు

## రైతులందరికీ రుణమాఫీని వర్తింప చేయాలి

### ఇచ్చిన మార్గదర్శకాలలో నిబంధనలను సడలించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కొరకు ఇచ్చిన మార్గదర్శకంలో అనేక నిబంధనల మూలంగా అర్హులైన పేద మధ్యతరగతి రైతులు రుణమాఫీకి దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని వాటిని సవరించాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న నిబంధనలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల దగ్గర గాని, రైతు మిత్ర గ్రూపుల వద్ద లేదా ఇతర సంస్థలతో తీసుకున్న రుణాలను చెల్లించేది లేదన్నట్టుగా నిబంధన ఉందని, దీని మూలంగా పేద మధ్యతరగతి రైతులు ప్రధానంగా దళిత అట్టడుగు వర్గాల రైతాంగం పోయే ప్రమాదం ఉందని దీన్ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండు లక్షల పైన అప్పులు ఉన్న రైతులు ముందు వాటిని చెల్లించిన తర్వాత రైతు రుణమాఫీ జరుగుతుందని తెలపటం మూలంగా రైతుల నష్టపోయే ప్రమాదం ఉందని ఇప్పటికే వర్ష భావ పరిస్థితుల వలన గతంలో పంటలు పండక అప్పుల పాలైన రైతులు ఇప్పుడు వర్షాకాలం పంటలకు పెట్టుబడి పెట్టి ఇబ్బందులు పడుతున్న రైతాంగం ముందు బ్యాంకులో ఉన్నప్పుడు తీర్చాలంటే సాధ్యమయ్యే పని కాదని అందువల్ల ముందుగా ప్రభుత్వం రెండు లక్షల రుణాన్ని పంటలు వచ్చిన తర్వాత డబ్బులను రైతులు చెల్లించేటట్టు ఆదేశాలు ఇవ్వాలని ఆయన అన్నారు. అదేవిధంగా కే అనేకమంది ప్రజలు ప్రజా పాలన కార్యక్రమంలో పాసుబుక్కుల కొరకు, రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ వారికి అవి అందలేదని అందువల్ల రుణమాఫీకి వాటిని ఉంచాలని నిబంధన పెట్టటం సరైనది కాదని వాటిని సవరించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరి పంట రుణాలను మాఫీ చేసేటట్టు అందరికీ రుణమాఫీ వర్తించేటట్టు నిబంధనలను విడుదల చేసి జి వో ఇచ్చినప్పుడు మాత్రమే రైతులు సంతృప్తి చెందుతారని ఆయన అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో పని చేసిన అర్హులైన కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలి

### ఉమ్మడి జిల్లాలో వంద ఉద్యోగాలు ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఉద్యమంలో పని చేసిన అర్హులైన కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని జిల్లా నిరుద్యోగ కళాకారుల అద్యక్షులు చిట్టి బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని గౌతంనగర్ ఎన్జీఓఎస్ కాలనీ లోని ఆంజనేయులు స్టూడియోలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కోసం గోసి, గొంగడి వేసుకొని కాలికి గజ్జలు కట్టుకొని ఊరూరా తిరిగి ఉద్యమ స్ఫూర్తిని రగిలించామని అన్నారు. ఉద్యమం కోసం చేస్తున్న ఉద్యోగాలను సైతం. వదిలేసి, భార్య పిల్లలకు దూరంగా ఉంటూ ఎన్నో కష్టాలు పడి“ధూమ్ దాం”లు నిర్వహించామని అన్నారు.తెలంగాణ వచ్చేవరకు నిరంతరాయంగా పనిచేసినామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 550 మందికి ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ సారథి ఛైర్మన్ రసమయి బాలకిషన్ డబ్బులకు అమ్ముడు పోయి, వారికి నచ్చిన వారికి అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని, అర్హులకు అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం మా కుటుంబాలు దీనవస్థలో ఉన్నాయని, ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, పదేళ్లుగా రాష్ట్ర మంత్రులు, జిల్లా మంత్రులకు ఎన్నో సార్లు వినతి పత్రలు అందించామని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ఉమ్మడి నాయకులు ఎమ్మెల్యేలు కళాకారుల బాధలను అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో 26 ఉద్యోగాలు ఇచ్చారని, ఇతర జిల్లా లతో సమానంగా ఉమ్మడి జిల్లాలో వంద ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో దేగావత్ గణేష్, మాడ వేడి ఆంజనేయులు, సబావత్ గోపాల్, కర్క రమేష్ వాడి, మహేందర్, సంజీవ్, డప్పు స్వామి, సద్గురు, దేవరాజ్, శ్రీనివాస్, కిష్టయ్య, రమేష్, సింగరాయపల్లి సాయిలు, శంకర్ గౌడ్, వెంకన్న, కిషన్, శ్యామ్, అశోక్, శ్రీను, రాము, అశోక్ తదితర కళాకారులు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీ సంబరాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్షా సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలో గురువారం జరిగే రైతు రుణమాఫీ సంబురాల ఏర్పాట్లపై తన నివాసంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో సన్నాహక సమావేశం నిర్వహించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూరాష్ట్ర రైతులను రుణ విముక్తి చేయడంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలో లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు ఉన్న రైతులకు రేపు రుణమాఫీ మొత్తం బ్యాంకులో జమ చేస్తారు.ఆగస్టు నెల లోపల రెండు లక్షల రూపాయల రైతులకు రుణమాఫీ అమలు చేస్తారు.లక్ష రూపాయల లోపు ఉన్న రాష్ట్రంలోని మొత్తం 11.50 లక్షల మంది రైతులకు రేపు రూ. 6,800 కోట్లు అందుతాయి.ఇంత భారీ మొత్తంలో రైతులకు రుణమాఫీ జరగడం గొప్ప విషయం. బాన్సువాడ నియోజకవర్గంలో లక్ష రూపాయల వరకు ఉన్న 13,600 మంది రైతులకు లబ్ది చేకూరుతుంది.రైతు రుణమాఫీని పురస్కరించుకుని ప్రతి ఏ ఈ ఓ క్లస్టర్ పరిధిలోని లబ్ది పొందిన రైతులతో రైతు వేదిక వద్ద సంబురాలు జరపాలి. ఈ సంబురాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొంటారు.అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలి.కాసుల బాలరాజు మాట్లాడుతూ.పోచారం శీనన్న నాయకత్వంలో బాన్సువాడ నియోజకవర్గం అద్భుతంగా అభివృద్ధి చెందింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కూడా ఈ అభివృద్ధి కొనసాగుతుంది.కొంతమంది హైదరాబాద్ లో కూచోని గాలి మాటలు మాట్లాడుతున్నారు. కానీ నేను, శీనన్న స్థానికంగా అందరికీ అందుబాటులో ఉంటూ అండగా ఉంటాం.ఆగ్రోస్ సంస్థ ద్వారా రైతులకు మేలు జరిగే విదంగా పనులు చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బాన్సువాడ మున్సిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, ఏ డి ఏ అనిల్ కుమార్, తోపాటు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధానంలో తొలి ఏకాదశి పూజలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప సన్నిధానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర, సహస్రనామాలతో పూజించి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా గురుస్వామి పిన్నూరి మల్లికార్జున్ మాట్లాడుతూ తొలి ఏకాదశి ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రవి, శ్రీరామ్, శ్రీనివాస్ ,రాజా గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.శ్రీ రుక్మిణి విఠలేశ్వర మందిరంలో.బాన్సువాడ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ రుక్మిణి విఠలేశ్వర మందిరం ఆవరణలో బుధవారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మందిరాన్ని పూలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించారు.తొలి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శ్రీ రుక్మిణి విఠలేశ్వరుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి మోచి గణేష్, ప్రతినిధులు గడ్డమీద అంజా గౌడ్ తో పాటు భక్తులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజును అభినందించిన బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ గా కాసుల బాలరాజు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా... బాన్సువాడ డివిజన్ బంజారా ఉద్యోగుల శాఖ పక్షాన మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవి సింగ్, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర బద్యులు చంద్రశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి షంభ్య ,మండల అధ్యక్షులు లక్య, ఎస్ జి టి యూనియన్ అధ్యక్షులు విఠల్ పిడి తారచంద్ , శ్రీరామ్ , సురేందర్ , వసంత్ , లక్షమన్ ,గోపి , శంకర్ , రెడ్య అమర్సింగ్ , ప్రవీణ్ , సంజయ్ , రవీందర్ సింగ్ ,సురేష్ , డెవిసింగ్, తదితరులు, పాల్గొన్నారు.సోషల్ మీడియా కన్వీనర్ ఇలియాస్ అలీ.తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ గా నియమితులు అయిన కాసుల బాలరాజు అన్న నీ వారి స్వగృహం లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సోషల్ మీడియా కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇలియాస్ అలీ వారితో పాటు నశ్రుల్లాబా ద్ మండల మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-07-24)fff_times of varha main (13-2).qxd 7/18/2024 6:06 AM Page 5



## తొలి ఏకాదశి పండగ పూజాలు.



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం నేరడ గ్రామంలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఇంగువ గిరి శర్మ చే స్వామి వారి పట్టు వస్త్రాలు పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అనారోగ్యం చేత వృద్దురాలు మృతి.



**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.**

అనారోగ్యం చేత వృదురాలు మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ మండల దుర్గానగర్ క్రిందితాండ బస్ స్టాండ్ సమీపములో గల, ప్రయివేట్ వ్యక్తి నిర్మించికున్న గధులలో, గుర్తుతెలియని వృద్దురాలు మరణించిందని,మాక్లూర్ ఎఎస్ఐ గంగాధర్ తెలిపారు.మృతురాలి వయసు దాదాపు 75 సంత్సరాలు యుంటుందని, ముఖముపై పురుగులు పారి గుర్తుపట్టలేని విధంగా యున్నదని, మృతురాలు ఒంటిపై ఎరుపు, తెలుపు, రంగుల డబ్బాల నైటి ధరించి యున్నదని తెలియజేశారు.ఘటన స్థలములో ఆనవాల ప్రకారం, మృతురాలు యాచాకురాలిగా, వయస్సు ప్రకారం ఏదో వ్యాది కారణంగా మృతి చెందవచ్చని, మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించిన ట్లుతెలిపారు. మృతు రాలికి ఎవరన్న తెలిసిన బంధువులు యుంటే, మాక్లూర్ పోలీసులను సంప్రదించాలని అన్నారు.

## ఎడపల్లిలో వ్యక్తి అదృశ్యం..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మొగిలి చర్ల చిన్న సాయిలు అనే యువకుడు కనిపించడం లేదని సాయిలు సోదరుడు పెద్దసాయిలు బుదవారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.గత 5రోజుల క్రితం కూలి పనికి వెలుతున్నానని అని చెప్పి ఇప్పటి వరకు తిరిగి రాలేదని, బంధువుల ఇండ్లలో వెతికినా అతని ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పెద్ద సాయిలు పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.తెలుగు హిందీ భాషలు మాట్లాడగల చిన్న సాయిలు ఆచూకి తెలిసిన వారు ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని ఆయన కోరారు.

## పాలడుగు తిరుపతికి తెలంగాణ ఉద్యమకారుల నివాళి

**- ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**



**చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన పాలడుగు తిరుపతి (90) గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు చంద్రుగొండ లోని తిరుపతి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న వ్యక్తులకు ఎలాంటి బెనిఫిట్స్ లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా చితికిపోయి ఇబ్బందులు గురవుతున్నారని. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి వారికి పెన్షన్లు, 10 లక్షల సాదారణ బీమా (ఇన్సూరెన్స్), హెల్త్ కార్డులు, మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదె లింగయ్య, షేక్ జాఫర్, గుగులోత్ రమేష్ నాయక్, శ్రీరాముల రమేష్, రామిశెట్టి సైదయ్య, అన్వర్, చల్లపల్లి రాజా, సులభం శీను, నాభీద్, దుంప అర్జున్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## బ్యాంబో క్లష్టర్ ను సందర్శించిన ఎస్సై జి. స్వప్న



**చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త**

చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఉన్న బ్యాంబో క్లష్టర్ చైర్మన్ వి సం నాగభూషణం సందర్శించమని కోరగా బ్యాంబో క్లష్టర్ కు తొలి ఏకాదశి బుధవారం రోజున నూతన ఎస్సై సందర్శించారు. బ్యాంబో క్లష్టర్ సభ్యులు వెదురుతో తయారు చేసిన నెమలి బొమ్మ ను గిఫ్ట్ గా ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంబో క్లష్టర్ గోడౌన్ ను బ్యాంబో క్లష్టర్ సభ్యులతో కలిసి పరిశీలించి అందులో తయారు చేస్తున్న వెదురు పర్నిచర్స్ ను సందర్శించారు. అలాగే బ్యాంబో క్లష్టర్ విధి విధానాలను క్లష్టర్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంబో క్లష్టర్ అభివృద్ధి చెందటానికి నా వంతు సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ బ్యాంబో క్లష్టర్ ను అభివృద్ధి చేస్తూ ఎంతోమందికి జీవనోపాధి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్,బ్యాంబో క్లష్టర్ చైర్మన్ వీసం నాగభూషణం,వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య, బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీలో అన్నీ సమస్యలే..

## ఇబ్బందుల్లో కాలనీ వాసులు.. కలెక్టర్‌కు పిర్యాదు చేసినా పరిష్కారం లేదు..

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో గల ఇందిరమ్మ కాలనీలో కనీసవసతులు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పదుతున్నారని,తమకు కనీస వసతులు కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.ఈ గ్రామంలో పదేళ్ల క్రితం ప్రభుత్వ భూమిలో 190మంది పేదలకు అప్పటి ప్రభుత్వం ప్లాట్లు పంపిణీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటిదాక ఆకాలనీ అభివృద్ధిని మాత్రం పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈకాలనీలో ఇంతవరకు డ్రైనేజీ లు కూడా నిర్మించలేదు. దీంతో కాలనీ వాసుల ఇండ్లలో నుండి వచ్చిన మురికి నీరు రోడ్లపై పారుతుంది. త్రాగునీటికోసం వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ లోకి మురికి నీరు చేరుతుందని వాటినే మేము త్రాగాల్సి వస్తుందని గ్రామస్తులు కలెక్టర్ కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. అంతే గాక ఈ కాలనీలో రోడ్లు నిర్మంచలేదని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించు కోవడంలేదని,కాలనీ వాసులు పేర్కొన్నారు. ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేయడమే తప్ప గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీ లోతట్టు ప్రాంతంలో వుండడంతో సరైన డ్రైనేజీ వ్యవస్థలేక గ్రామంలోని మురుగు నీరు అంతా కాలనీలోకి చేరి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటిని పంపిణీ చేసే బోర్ బావులు కూడా మురుగునీటి మధ్యన ఉండడంతో మురుగునీరు బోరు బావులలోకి వెలుతుందని, అవే నీటిని తాము తాగాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు.ఈ సమస్య గురించి అధికారులను ఎన్నిసార్లు కలిసిన పరిష్కారం లభించ లేదు.ఇప్పటికీ ఆసమస్య అలాగే ఉంది. తప్పితే పరిష్కారం లభించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీని అభివృద్ధికిలోకి తీసుకెళ్లాలని కోరుతున్నారు.









### ఇబ్బందులు పడుతున్నాం...

ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్లస్థలంలో అప్పు సొప్పులు చేసుకొని పక్కా ఇండ్లను నిర్మించుకున్నాం.కానీ కాలనీలో సరైన మోరీలు, వీధి లైట్లు,సిసిరోడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం అని మానస,కాలనీ వాసురాలు తెలిపారు. గ్రామంలోని మురికి నీరంతా మా ఇండ్ల ముందే వచ్చి చేరుతోంది.దీంతో దోమలు ఎక్కువై దుర్గంధం వెదజల్లుతోంది.మురికి నీరు బోరులోకి చేరుతుంది.గ్రామం నుండి వచ్చిన మురుగు నీరంతా బోరు బావిలోకి చేరుతోందని కాలనీ వాసులు నరేష్ అన్నారు. దీంతో కాలనీవాసులు అనారోగ్యం బారిన పడు తున్నారన్నారు.ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కళ్లు తెరిచి తమ కాలనీలో ప్రజలు అనుభవిస్తున్న వ్యథలను అర్థం చేసుకోవాలని, కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మానస, వర్షిణి, లావణ్య,బుజ్జమ్మ,రాజు, రత్నాకర్, శ్రీకాంత్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## స్కూటీని డీ కొట్టిన కారు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

అతివేగంతో వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్ ను డీకొని స్కూటీని డీ కొట్టిన సంఘటన ఎడపల్లి మండల కేంద్రంలోని దూపల్లి గేట్ వద్ద బుదవారం చోటుచేసుకుంది హైదరాబాద్ నుంచి బోధన్ సాలురా వైపు వెళుతున్న టిఎస్10 ఈఆర్ 6616 నెంబరుగల కారు ఎడపల్లి మండలం లోని దూపల్లి గేట్ వద్ద అతివేగంగా వెళుతూ అదుపు తప్పటంతో డివైడర్ ను ఢీకొని స్కూటిని కొట్టింది.ఆ సమయంలో రోడ్డుపై ఎలాంటివాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ఈఘటనలో ఎవరికి గాయాలు కాకపోగా డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకున్నాడు.

## బోనాల ఉత్సవాల కు దేవాలయాలకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

తెలంగాణ లో వైభవం గా జరిగే బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని అమ్మవారి దేవాలయాలకు 105 చెక్కులు ఇచ్చే కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మరియు కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని దేవాలయ నిర్వాహకులకు అందించారు.ఈ కార్యక్రమంలో నియోయికవర్గ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ,ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి,పండాల సతీష్ గౌడ్,మందాడి శ్రీనివాస్ రావు, సబేహా గౌసుద్దీన్, పి.శిరీషా బాబు రావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్,నాయకులు, పాల్గొన్నారు..

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గౌడ్‌ని కలసి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నేరెళ్ల శారద గౌడ్ ని 124 డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా వైస్ ప్రెసిడెంట్ దుర్గారాణి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ రావు, బి.సి సీనియర్ నాయకులు ఎమ్.విఠల్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో మహిళా మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

తుంగతుర్తి మండల కేంద్రంలో ఈరోజు అనగా తేదీ 17/ 7/ 2024 రోజున బండ్ల మహేశ్వరి భర్త సురేష్ గ్రామం సంగెం,మండలం తుంగతుర్తి ఫిర్యాదు చేసినది ఏమనగా ఆమె తల్లి అయినా ఏషమల్ల జయమ్మ భర్త మోష,వయసు 54 సంవత్సరాలు,ఈరోజు ఉదయం 9:30 గంటల సమయంలో వాళ్ళ ఇంటి వెనకాల ఉన్న మోటారు పనిచేయందున వాళ్ళ అమ్మ వెళ్లి వైరు పట్టుకొని సరిచేస్తుండగా ఆమె కుడి చేతికి కరెంట్ షాక్ తగిలి జయమ్మ అక్కడికక్కడే మరణించినదని ఫిర్యాదు చేసినది.ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు.

## భూమిలేని నిరుపేదలకు భూదానం చేసిన భూదాన్ రామచంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం




**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

భూమిలేని నిరుపేదలందరికీ భూమి దక్కాలనే సంకల్పంతో భూదాన్ ఉద్యమానికి ప్రప్రథమంగా భూదానం చేసి భూదాన ఉద్యమానికి ఊపిరిలూదిన మహనీయులు భూదాన్ రామచంద్రారెడ్డి 119వ జయంతోత్సవాలు భూధాన్ రామచంద్రారెడ్డి స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో, భూధాన్ బోర్డు సర్వసేవ మండలి జాతీయ అధ్యక్షుడు వెదిరే అరవింద్ రెడ్డి సభా అధ్యక్షతన బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ మంత్రివర్యులు చిన్నారెడ్డి, సర్వ సేవా సంఘం జాతీయ మేనేజింగ్ ట్రస్ట్ మహాదేవ్ విద్రోహి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని భూదాన్ రామచంద్రారెడ్డి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీలో భూ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికీ నీడ కల్పించాలన్నదే సిపిఐ పార్టీ సిద్ధాంతమని, భూదాను ఉద్యమ ప్రథమ భూదాత భూధాన్ రామచంద్రారెడ్డి అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగిస్తామని, ఈ క్రమంలో ఎన్ని అడ్డంకులు ఆటుపోట్లు ఎదురైన ముందుకు సాగుతామన్నారు. తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్స్ వారసులు చాకలి ఐలమ్మ మనవడు రామచంద్రయ్య, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, మల్లు స్వరాజ్యం కుమార్తె కరుణ,భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కుమారుడు,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు

## - భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

## పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



మొహర్రం సందర్భంగా జాజిరెడ్డిగూడెం గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.పీర్లను గ్రామంలో ఊరేగించి ఉత్సవాలను జరుపుకోగా కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొని పూజించారు.జాజిరెడ్డిగూడెంలో పెద్ద ఎత్తున ఉత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించగా ఈసారి కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఘనంగా మొహరం పండుగ ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్ జేరిపోతుల లక్ష్మణ్ గౌడ్, వల్లాల సత్యనారాయణ, తాటిపాముల జలంధర్, బింగి కృష్ణమూర్తి, కుంభం యాగయ్య, మౌలానా, హబీబ్ రెహమాన్, కోటమర్తి వెంకన్న,పాక వీరేష్ యాదవ్,సైదుల కిరణ్,మాదగాని విక్రమ్,నిమ్మల కుమార్,నర్సింగ మహేష్, నర్సింగ సమ్మయ్య, కోటమర్తి వీరయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వ్యవసాయ కూలీలకు రోజు కూలి 600 ఇవ్వాలి

## అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం

## రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఎనిమిది వందల మంది వ్యవసాయ కూలీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 34 మంది ముఠామేస్త్రిలు నాగులంచ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సమావేశమై రోజు కూలి 250 రూపాయల నుంచి 300 కు పెంచాలని తీర్మానం చేసినారు. ఈ సందర్భంగా వ్యవసాయ కూలీ ముఠామేస్త్రి ఉద్దేశించి అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బంధాల వెంకయ్య మాట్లాడుతూ నేడు తిరిగిన నిత్య అవసరాల తో పోల్చుకుంటే వ్యవసాయ కూలీలు జీవనం సాగించాలంటే కనీసం రోజు కూలి 600డాలని అన్నారు .నిత్యవసర ధరలు ఆకాశానికి అంటుతున్నందున వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాలు రోజురోజుకీ పడిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ కూలీల స్థితిగతులను ఆలోచించకుండా కనీస వేతనం రోజు కూలి 375 రూపాయలగా ప్రభుత్వాలు ప్రకటించడం కూలీల ఎడల ఈ ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుంది అన్నారు. నేడు ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలి 375 రూపాయలు కూడా గ్రామాల్లో అమలు కావటం లేదు అన్నారు కనీస వేతనం అమలకు మండల తాసిల్దారులు అధికారులు పూనుకోవాలని కనీస వేతన అమ్మలకు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. నాగులవంచ వ్యవసాయ కూలీలు ప్రభుత్వ కనీస వేతనం కంటే తక్కువ కూలి 300 అడుగుతున్నారని అడుగుతున్నారని అందుకు నాగులంచ రైతులు పెద్ద మనసు చేసుకొని వారు అడిగిన 300 కూలి పెంచాలని విజ్ఞప్తి చేసినారు. వారు రైతులని నష్టపోయేది కూలీలకు కూలి పెంచటం వల్ల కాదని, ప్రభుత్వ విధానాల వలన పెరిగే పెట్టుబడుల వలన మరియు పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల నష్టపోతున్నారని ఆ నష్టాన్ని పూడ్చుకోవడం కోసం కూలీల పొట్ట కొట్టి వారి కూలీ తగ్గించొద్దని రైతులకు విజ్ఞప్తి చేసినారు ఈ సందర్భంగా వ్యవసాయ కూలీ ముఠామేస్త్రిలు మాట్లాడుతూ రైతులకు కూలీలకు ఒకరిపై ఒకరు ఆధారం ఉంటుందని అందుకు రైతులు పెద్ద మనసు చేసుకొని వ్యవసాయ కూలీలతో చర్చలకు రావాలని, రోజు కూలి 300 పెంచాలని కోరినారు రైతులు చర్చలకు రాకుండా 250 కూలి 300 కు పెంచకుంటే పెంచే వరకు ఎన్ని రోజులైనా సమ్మె చేస్తామని ఈ సందర్భంగా తీర్మానించుకున్నారు . ఈ వ్యవసాయ కూలీల ముఠామేస్త్రుల సమావేశంలో ముఠామేస్త్రిలు ఎస్కే హుస్సేన్, బి కిట్టమ్మ ,జల్లా రత్న రెడ్డి, బోయిన హైమ ,దేవర భాగ్యమ్మ, వడ్డెబోయిన రామేశ్వరి, వైరు గోవిందమ్మ ,ఎస్కే మైబు గురుజాల విమల ,కంచర్ల కళ్యాణి, బైరు అక్కమ్మ, అనగాని లక్ష్మి, మురళి చుక్కమ్మ ,లింగం నాగేంద్ర, కంభం మంగతాయి ,చిర్రా భారతమ్మ ,సిల్వర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# పెట్రోల్ బంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పెట్రోల్, డిజిల్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమేష్ రెడ్డి, రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న బాల్య స్నేహితులు

## మేమున్నామంటూ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసి మెలిసి ఆటలాడు కుంటూ చదువ ్కున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు కే. వాసు కోమాట్ల గూడెం చింతకాని మండలంలో నివాసం ఉ ంటున్నాడు. వాసు అతని కుమార్తె అనారోగ్యంతో ఉన్నారాన్న విషయం తోటి స్నేహితుడు గమిడి కొండలు వాట్స్ ప్ ద్వారా తెలుసు కున్నారు.ప్రస్తుతం అతను ఖమ్మం ఎన్ఎస్పీ కాలువ గట్టుపై చిన్న రేకుల ఇంటిలో గత 15 సంవత్సరాల నుండి అత్యంత గడ్డు పరిస్థితిలో జీవితం కొనసాగిస్తున్నారు.వాసుకి 15 సంవత్సరాల క్రితమే కిడ్నీ ఇన్ఫెక్షన్ రావడంతో హాస్పిటల్ లో వైద్యం చేయించినప్పటికి పరిస్థితి చేయిజారి కిడ్నీని తొలగించడం జరిగింది.తన భాగస్వామికూలీ నాలి చేసి ఇద్దరు పిల్లలు ను చదివిస్తూ జీవనం గడుపుతున్నారు.పాప ప్రస్తుతం బీటెక్ 75శాతం మార్కులతో ఫైనల్ ఇయర్ చదువుతుంది.గత 8నెలలు నుండి లంగ్స్ ఇన్ఫెక్షన్ వచ్చి న్యూమోనియా వ్యాధికి గురై కాలేజీ ఎగ్జామ్స్ ఫీజు 5000 కూడా కట్టలేని ధీనాస్థితిలో ఇంటివద్దనే ఉంటుంది.ఇంకో 15 రోజులు లో ఫైనల్ ఎగ్జామ్స్ ఉన్నాయి.అతని కుమారుడు కుడా చదువు మధ్యలో మానేసి కుటుంబ పోషణ కోసం పనికి వెళ్తున్నాడు.వాసు అతని భార్య కి అనారోగ్యం,మరో వైపు ఆర్థిక లేమితో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందన్న విషయం తెలిసిన తోటి మిత్రులు చలించిపోయారు.ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. రావినూతల గ్రామానికి చెందిన స్నేహితులు కూరపాటి సురేష్,బానోతు రమేష్,గమిడి కొండలు,అప్పారావు, మరీదు వేంకటేశ్వర్లు వారికి తోచిన విదంగా ప్రస్తుతానికి సమకూర్చిన 12000/నగదు మొత్తాన్ని మిత్రుడి కుటుంబానికీ అందజేశారు.మనకు మన ఉపాధ్యాయులు ఎంతో మంచి విలువలతో కూడిన విద్యను బోధించి మన భవిష్యత్తు ఉన్నతి కి తోడ్పాటును అందించారు.అట్టి మంచి మానవత్వంతో కూడిన విలువలతో తోటి మానవునికి మనకు చేతనైన సహాయ,సహకారాలు మానవతా దృక్పథంతో అందిద్దాం "మానవ సేవే మాధవ సేవ " అనే నానుడిని నిజం చేద్దా మని మిగతా వారి స్నేహితులకు తెలుపుతున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి తిరిగి అప్పగించిన ఎస్ఐ మధుబాబు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ గల సెల్ ఫోన్ ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐ ఈయర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రేస్ చేసి బుధవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది. తను. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

రామేశ్వర పల్లి సొసైటీ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులు అందజేశారు. సొసైటీలో సభ్యత్వం ఉన్న లింగారెడ్డి,గంగరాజు,మృతి చెందారు.జనతా ఇన్సూరెన్స్ ద్వారా లక్ష రూపాయల చొప్పున మంజూరయ్యాయి.మృతుల కుటుంబ సభ్యులకు సొసైటీ అధ్యక్షులు భూమి రెడ్డి అందజేశారు.కార్యక్రమంలో సొసైటీ సీఈవో శంకర్ పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

రూ. 2లక్షల రుణమాఫీకి కొరివిపెడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణం తీసుకున్న రైతులందరికి ఏక కాలంలో రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన పెట్టడం వలన కార్డులు లేని రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేసారు.షరతులు లేకుండా పట్టాదారు పాసుపుస్తకం ఆధారంగానే రుణమాఫీ చేయాలని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజాపోరాటాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కడారి నరేష్,బైరబోయిన పెద్దయ్య,మామిడాల రాజలింగం,అరిగె నాగరాజు, బైరబోయిన వెంకన్న, దావుల లింగయ్య,కొమారి నాగరాజు,అంకిరెడ్డి వెంకన్న, కేలోతు రవీందర్ నాయక్, దావుల నాగరాజు, ప్రసాద్, ఆకారపు శ్రీను, అంకిరెడ్డి సందీప్, బింగి సాయి, పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి


## సీపీఐ (ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని సీపీఐ (ఎం) మానుకోట జిల్లా నాయకులు గునిగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనల వలన అనేకమంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాల్లో వివాహములు అయ్యి వేరే వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతిరాత పహాని నకాల, ఈ పహాని ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాల వారసులకు ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని అన్నారు. 2024 సంవత్సరం నుంచి కేసీఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా ఉన్న రైతులు ఇంకా ఉన్నారు అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి సుధాకర్, జక్కుల లింగయ్య, కాయిత వీరయ్య, బొల్లు వీరన్న, మర్రి వెంకన్న, గునిగంటి వెంకన్న, బరపాటి శ్రీను, శంకర్, లింగన్న, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బాధ్యత కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు.మండలంలోని పెద్ద మల్లారెడ్డిగ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి న మృతి చెందారు.దీంతో వారి కుటుంబానికి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ (పెద్ద మల్లారెడ్డి) 2002-2003 పదో తరగతి విద్యార్థులు రూపాయలు 30,116/-హెల్పింగ్ హాండ్స్ సభ్యులు 20 వేల రూపాయలు మొత్తం కలిపి 50,116 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అమెరికాలో స్టాఫ్ వేర్ ఉద్యోగం చేస్తున్న కొంతమంది తెలుగు స్నేహితులు కలిసి హెల్పింగ్ హాండ్స్ అనే గ్రూపుని నిర్మించి వారి యొక్క నెలసరి జీతం నుండి కొంత మొత్తం ను ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం చేస్తున్నారు.అందులో ఒకరు పెద్దమ్మ రెడ్డి గ్రామానికి చెందిన నా వత్ సంతోష్ కుమార్ గారు కీర్తిశేషులు మెట్టు ప్రవీణ్ కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఆర్థిక సాయం చేయడం జరిగింది.హెల్పింగ్ హాండ్స్ సభ్యులకు ధన్యవాదములు.

# మంచి పనికి రివార్డ్.. లేకపోతే పనిష్మెంట్ :

## సిపి రాచకొండ సుధీర్ బాబు ఐపిఎస్



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అధికారులు మంచి పని చేస్తే వారికి రివార్డ్ ఇస్తామని లేకపోతే పనిష్మెంట్ ఇస్తామని సిపి రాచకొండ సుధీర్ బాబు ఐపిఎస్ హెచ్చరించారు. సంస్థాన్ నారాయణపూర్ పొలిస్టేషన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బాధితుల నుండి లంచం తీసుకున్నట్లు వివిధ సోషల్ మీడియాలో వచ్చిన వార్తల మీద విచారణ జరిపి సూర్య నారాయణను రాచకొండ సిపి ఈరోజు సస్పెండ్ చేశారు.

# భర్తతో దుబాయ్ యువరాణి విడాకులు



దుబాయ్ యువరాణి షైకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన భర్త షేక్ మనాబిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్‌తో విడాకులు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ దంపతులకు తొలి సంతానం కలిగిన రెండు నెలలకే ఈ ప్రకటన రావడం గమనార్హం. అయితే ఈ విషయాన్ని ఆమె సామాజిక మాధ్యమం వేదికగా ప్రకటించడం ఆశ్చర్యానికి గురి చేసింది. " ప్రియమైన భర్తకు, మీరు ఇతరుల సహచర్యం కోరుకున్నందున మీతో విడాకులు తీసుకోవాలని నిశ్చయించుకున్నా. 'ఐ డైవర్స్ యూ '. టేక్ కేర్. మీ మాజీ భార్య " అని షైకా మహ్రా ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో దంపతులిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడం, వారు కలిసి దిగిన ఫోటోలను డిలీట్ చేయడంతో ఈ వార్త వైరల్‌గా మారింది.సోషల్ మీడియాలో ఒకరినొకరు బ్లాక్ చేసుకున్నారని కొందరు .. షైకామహ్రా అకౌంట్ హ్యాక్ అయ్యిందని మరికొందరు చర్చించుకుంటున్నారు. పలువురు నెటిజన్లు మాత్రం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని మహ్రాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. దుబాయ్ పాలకుడు, యూఏఈ ప్రధాన మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తౌమ్ కుమార్తె షేక్ మెహ్రా. బ్రిటన్‌లో ఉన్నత విద్య అభ్యసించిన ఆమె అంతర్జాతీయ వ్యవహారాల్లో పట్టా పొందారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనాబిన్ మొహమ్మద్అల్ మక్తూమ్‌తో మే 27, 2023 న వీరి వివాహం జరిగింది. ఏడాది తర్వాత తన జీవితంలో అత్యంత విలువైన జ్ఞాపకమని పేర్కొంటూ భర్త, చిన్నారితో కూడిన ఫోటోలను మహా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే ' మనమిద్దరం మాత్రమే ' అంటూ చిన్నారితో కూడిన మరో ఫోటోతో పోస్ట్ పెట్టడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యం లోనే విడాకుల గురించి యువరాణి బహిరంగంగా ప్రకటించడం ముఖ్యవిశేషం.

## ఐలోని మల్లన్నకు తొలిఏకాదశి ప్రత్యేక పూజలు

### భక్తులకు శాకాంబరి అలంకరణలో అమ్మవారి దర్శనం

టైమ్స్ఆఫ్ వార్త - వర్ధన్నపేట:







హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానములో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటల నుండి 7 వరకు మహా గణపతి పూజ, మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. గత సంవత్సరం మాదిరిగా ఆకేరు వాగు నుండి కొత్త జలాలను అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛరణలతో తీసుకువచ్చి, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం ఉదయం 7 గంటల నుండి12 వరకు గ్రామస్థులు బిందెలతో నీరు తెచ్చి, స్వామి వారి లింగానికి అభిషేకం చేశారు. తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని బుధవారం ఉదయం 7గంటల నుండి శ్రీ భ్రమరాంబికా అమ్మవారు శాకాంబరీ అలంకరణలో (వివిధ కూరగాయలతో అలంకరణ) దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరే టివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు, పలువురు నాయకు లు, గ్రామస్తులు శ్రీ స్వామి వారిని, అమ్మ వార్లను దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ గార్లు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పార్టీ మారి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టమన్నారు..**

**రాత్రికి రాత్రి పార్టీ మారుతున్న వారిని ఏరాళ్ళతో కొట్టాలి : సిఎం చెప్పాలి?**

**పరిపాలన మరిచి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్న పనిలో రేవంత్ రెడ్డి**

**నాడు బిఆర్ఎస్ చేసిన తప్పులను నేడు కాంగ్రెస్ చేస్తుంది అనుభవించక తప్పదు?**

**అధికారంలోకి వచ్చి ఆనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను చవి చేస్తున్న రేవంత్ ప్రభుత్వం**

**ఆర్..(అంటే రేవంత్)**

**బి..(అంటే బట్టి ) టాక్స్ చెల్లించే కాంట్రాక్టర్లకే బిల్లుల చెల్లింపులు?**

**కంచర్ల రామకృష్ణారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీవ్ర ఆరోపణ**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అమలకు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే రాష్ట్ర ప్రజల నుండి వ్యతిరేకతను చవిచూస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అతి తక్కువ వ్యవధిలో రాష్ట్ర ప్రజల నుండి తీవ్రస్థాయిలో వ్యతిరేకతను చూస్తున్న ప్రభుత్వమని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనిని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వ హాయంలో కాంగ్రెస్ పార్టీకి. చెందిన 12 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీ లో చేర్చుకొని ఇటీవల జరిగిన ఎన్నికల్లో వారికే టికెట్లు ఇవ్వడంతో పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణమని ఆయన వివరించారు.అంతేకాకుండా నాడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులుగా ఉన్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ చేరిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాళ్లతో కొట్టుతో వెంబడించాలని తన పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన పిలుపు, ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నాయి ఎమ్మెల్యేలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి పార్టీ కార్యకర్తలతో రాళ్లతో కొట్టి పార్టీలో కొనసాగిస్తారా లేక వారిని ఎటు కాకుండా చేస్తారా రేవంత్ రెడ్డి ఏ వివరించాలని కంచర్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కాంగ్రెస్ స్వార్థ ప్రయోజనాల కోసం లక్షలాది రూపాయలను ఏరచూపి, అధికార దర్పం కోసం కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నప్పటికీ వారు సుప్రీంకోర్టు తీర్పు మేరకు పార్టీ ఫిరాయింపుల చట్టం కింద త్వరలోనే వారు వారి పదవులను కోల్పోక తప్పదని కంచర్ల ఆశాభావం వ్యక్తపరిచారు. అంతేగాక భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ చవిచూసిన అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ చూడబోనున్నదని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి అభ్యర్థులు టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని అసెంబ్లీ ఎన్నికల ముందు నిలదీయాలని, తరిమి తరిమి కొట్టాలని కాంగ్రెస్ కేడర్ కు పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలను తమ పార్టీలో ఇలా చేర్చుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో భూముల విలువలు తీవ్రంగా పడిపోయాయని. రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలయిందని, ఇటువంటి పరిస్థితులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను విక్రయించేందుకు చేస్తున్న ప్రయత్నాలను టిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని అంతేగాక భూముల క్రయ విక్రయాల స్టాంప్ డ్యూటీ చార్జీలను పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిర్మించుకోవాలని లేనియెడల బి ఆర్ ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఉద్యమించబడునున్నదని ఆయన హెచ్చరిం చారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాల నుండి ఎందరో వ్యాపారవేత్తలు వచ్చారని. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తరువాత ఏఒక్క వ్యాపార సంస్థలు, కంపెనీల యజమానులు ఎందుకు ముందుకు రావడం లేదని ఆయన విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేందుకు రైతు భీమా, రైతు బంధు ,రుణమాఫీ విషయాలలో నాడు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మంజూరు చేయకుండా ప్రజా అభిప్రాయ సేకరణ అనే పేరుతో కాలయాపన చేస్తున్నదని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎవరికి అందినంత వారు దోచుకోవాలన్న నినాదంతో ముందుకు పోతున్నారని, అందుకు నిదర్శనం రాష్ట్రాన్ని కాంట్రాక్టర్లకు చెల్లించే బిల్లులలో ఆర్ అంటే రేవంత్, బి అంటే బట్టి విక్రమార్కల ట్యాక్స్ చెల్లిస్తేనే బిల్లులు మంజూరు అవుతున్నాయని సదర్ కాంట్రాక్టర్లే ఆరోపించడం విడ్డూరంగా ఉందని కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు నాడు చేసిన హామీల అమలకు కృషి చేయడం వదిలేసి ఇతర పార్టీల నాయకులను తమ పార్టీలో చేర్చుకునేందుకు కృషి చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మూసి పక్షాలను కోసం 70 వేల కోట్లు మంజూరు చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఆమె ఏమైనట్లు ఆయన ప్రశ్నించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో చోటు చేసుకుం టున్న ఇసుక మాఫియాపై ముఖ్యమంత్రి స్పందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కోల్పుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, సుధ గాని హరి శంకర్, కల్లూరు రామచంద్రారెడ్డి, కంచి మల్లయ్య,ఇతర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రుణమాఫీ



(మొదటి పేజీ తరువాయి)..

మభ్యపెట్టడం లేద న్నారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉందని అన్నారు. అందుకే ఏకమొత్తంలో రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నట్టు వివరించారు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే ఈ రుణమాఫీ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని ప్రజలకు వివరించాలని కోరారు.

# రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులా?

(మొదటి పేజీ తరువాయి)..



గురువారం 11లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తే, మిగిలిన 49లక్షల మంది పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రేషన్‌కార్డు లేని కుటుంబాల పరిస్థితి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కొద్దిమందికే రుణమాఫీ ఇచ్చి సంబురాలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని, రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీకి నిధులు మళ్లిస్తున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కట్టిన రైతువేదికలే నేడు కాంగ్రెస్ వేడుకలకు పనికివస్తున్నాయని పేర్కొన్నారు. ఆనాడు వ్యతిరేకించిన రైతు వేదికలు, కాళేశ్వరం, సచివాలయాలు నేడు కాంగ్రెస్ పార్టీకి దికయ్యాయని ఎద్దేవా చేశారు.

# 2025 డిసెంబర్ నాటికి పాలమూరు ప్రాజెక్టుల పూర్తి

(మొదటి పేజీ తరువాయి)..

ఇ యన్ సి అనిల్ కుమార్ సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పా ల్గొన్నారు.
అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్,ఆర్ బి ఎల్ ఐ యస్,జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ఐయస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి , నెట్టెంపాడు, భీమా,కల్వకుర్తి ఎల్ ఐ సి లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్,పాలెం వాగు, మత్తడి వాగు,యస్.ఆర్‌యస్.పి ఫెస్2,చనాకా కోరాట, లోయర్ పెన్ గంగా, దేవాదుల ,మోదీ కుంటవాగు,యస్. వై. పి జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై స మగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వీటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలో ని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీ పాద ఎల్లంపల్లి,జేసిఆర్‌డిఎల్‌యస్ తదితరాలు పూర్తి చే సేందుకు 8,000 కోట్ల పైచిలుకు ఖర్చు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు. అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో రూ. 11 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖాకు పంపాలని నిర్ణయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ. 28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా, అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డియే రూ. 18,000 కోట్లు అని, మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి,ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు. ఏ కేటగిరీలో రూ. 240.66 కోట్లతో 47,882 ఎకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అదే విధంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు రూ.7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన తెలిపారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర్‌మట్ ప్రాజెక్టు ను ఈ నెల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో రాజీవ్ కెనాల్(సీతారాం ప్రాజెక్ట్ )ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.నదుల అనుసంధానం ప్రతిపాదనలను పరిశీలన చేస్తామన్నారు.

### త్వరలో ప్రమోషన్లు..బదిలీలు:

నీటిపారుదల శాఖను పునర్వ్యస్థీకరించనున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్లకు త్వరలోనే పచ్చజెండా వూపనున్నట్టు తెలిపారు. అంతే కాకుండా ఉద్యోగుల బదిలీలకు కూడా ఆదేశాలిచ్చామన్నారు. కోర్టులో ఉన్న పలు కేసులకు సంబంధించి న్యాయ నిపుణుల సలహాల మేరకు ముందుకు పోనున్నట్టు తెలిపారు

### మేడిగడ్డపై 20న ఢిల్లీలో సమావేశం:

మేడిగడ్డ బ్యారేజికి సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలను కూడా సమీక్షించామని మంత్రి వెల్లడించారు. ఈ నెల 20న ఢిల్లీలో ఇందుకు సంబంధించిన సమావేశం ఉందన్నారు.ఈ సమావేశానికి తనతోపాటుగా నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై కూడా చర్చిస్తామన్నారు. ఈ వర్షాకాలంలో గోదావరి నదికి వచ్చే వరదల నుంచి మేడిగడ్డతోపాటు అన్నారం , సుందిళ్ల బ్యారేజిలను ఎవిధంగా కాపాడుకోవాలో ఈ సామవేశంలో చర్చించి నిర్ణయించనున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు తథ్యం

(మొదటి పేజీ తరువాయి)..



పంట రుణమాఫీ జీవో మార్చాల్సిందే
రేవంత్‌రెడ్డి సర్కార్ పంట రుణమాఫీ జీవోను మార్చాల్సిందేనని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రేషన్‌కార్డు, కుటుంబాల ఆధారంగా పంట రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చి, ఇప్పుడేమో రేషన్‌కార్డు వద్దు పాస్‌బుక్ చాలు అంటున్నారని చెప్పారు. రుణమాఫీకి సీఎం నోటిమాటలు చెల్లవని, కొత్తజీవోలు కావాలని అన్నారు. పీఎం కిసాన్ నిబంధనలు లేకుండానే రుణమాఫీ చేయాలని హరీశ్‌రావు కోరారు.

### ఆరునూరైనా మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే

ఆరునూరైనా భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలోనూ రెండోసారి అధికారంలోకి రాలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహానికి గురికాకుండా పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ నాయకత్వం, కార్యకర్తల సంక్షేమంపై మరింత దృష్టిపెడతామని తెలిపారు. పార్టీ క్యాడర్‌ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే సత్యనారాయణ, కార్పొరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి, మెట్టుకుమార్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్లు రోజాబాల్‌రెడ్డి, లలితాసోమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066